వార్డు ప్రజలకు మెరుగైన సేవలందించడమే మా లక్ష్యం

●11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్



కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 14/ అక్షరం న్యూస్:

వార్డు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే తమ లక్ష్యమని జమ్మికుంట మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా వార్డులో విద్యుత్ తీగల పైన పేరుకుపోయిన మొక్కలను మున్సిపల్ సిబ్బంది సహకారంతో తొలగించారు. వార్డులోని వీధులు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.వార్డు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ స్పష్టం చేశారు.

కార్తీక మాసంలో భక్తి వెలుగులు ఆలయంపై ఆకాశదీపం

● ప్రదోష వేళలో ధ్వజస్తంభం వద్ద దీపారాధన

●నెలరోజుల పాటు వెలగనున్న ఆకాశదీపం



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 14 / అక్షరం న్యూస్:-

ప్రముఖ శైవక్షేత్రమైన భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శనివారం ఆకాశదీపం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజూ ప్రదోష వేళలో స్వామివారి ధ్వజస్తంభం వద్ద ఆకాశదీపాన్ని వెలిగించే కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆకాశదీపంలో నూనె పోస్తూ భక్తిశ్రద్ధలతో దీపారాధనలో పాల్గొంటున్నారు. కార్తీక మాసంలో ఆకాశదీపాన్ని వెలిగించడం వల్ల అపమృత్యు దోషాలు తొలగి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని సర్వాభీష్టాలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.కార్తీక మాసం నెలరోజుల పాటు ప్రతిరోజూ ప్రదోష వేళలో ఆకాశదీపం వెలిగించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం దీపకాంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటోంది. ఆకాశదీపం వెలుగుల్లో కొత్తకొండ క్షేత్రం భక్తిభావంతో అలరారుతుండగా, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

ఎస్ఆర్‌కే పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

● ఆటపాటలతో సందడి చేసిన చిన్నారులు.. విజేతలకు బహుమతులు

విద్యార్థులకు స్వీట్ల పంపిణీ



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 14 / అక్షర న్యూస్:

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శనివారం ముల్కనూర్‌లోని ఎస్ఆర్‌కే పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ చిన్నారుల ఆటపాటలు కేరింతలతో సందడిగా మారింది.మొదటగా బాలలంటే అమితమైన ప్రేమ చూపిన చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. పిల్లల విద్య, భవిష్యత్తు సమగ్ర అభివృద్ధికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విశేష ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆటల పోటీలు, పాటలు, నృత్యాలు, వివిధ వినోద కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులతో కలిసి ఆటపాటల్లో పాల్గొంటూ వారిని మరింత ఉత్సాహపరిచారు.అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. చివరగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కూన రాజు, ఉపాధ్యాయులు తిరుమణి, సదానందం, సంధ్యారాణి, అపర్ణ, రవళి, సంతోషి, సుమేర, సైనిక శ్రీ, జ్యోతి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

●విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : భారత తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరంలోని జవహర్‌నగర్‌లో ఉన్న నెహ్రూ విగ్రహానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఎం.డి. ముస్తఫా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని, స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పటిష్టమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, శాస్త్రీయ దృక్పథం, సమానత్వ విలువలకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.పిల్లలంటే నెహ్రూకు ఎంతో ప్రేమాభిమానాలని, దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని విశ్వసించేవారని గుర్తుచేశారు. అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. నెహ్రూ ఆశయాలు, సిద్ధాంతాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, సీనియర్ నాయకులు బొంతల రాజేష్, దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి, తానిపర్తి గోపాల్ రావు, సన్నీ భాయ్, కార్పొరేటర్లు గట్ల రమేష్, నెలికంటి రాము, ధూళికట్ట సతీష్, దొంతుల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, నాయకులు చుక్కల శ్రీనివాస్, కొమ్ము వేణు, గడ్డం శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, గుండేటి రాజేష్, మెంటం ఉదయ్ రాజ్, పేరావేన శ్రీనివాస్ యాదవ్, కళ్యాణి సింహాచలం, నజీమొద్దీన్, గఫూర్, చెరుకు బుచ్చిరెడ్డి, హమీద్, ఆడెపు రవి, కెంగర్ల కుమార్, మేకల అజయ్, సిరిపురం మహేష్, రాపెల్లి కార్తీక్, బబ్బీ పట్ల మధు, ఆరిఫ్, బంగారి శ్రీనివాస్ తదితరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16న విశేష రుద్రాభిషేకాలు 1,008 దీపాలతో సహస్ర జ్యోతిర్లింగార్చన

●23న ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ నవంబర్ 14 /అక్షరం న్యూస్:

పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శ్రీ ఉమా పృథ్వీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో (శివాలయం) అత్యంత వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. ఎన్నో ఏళ్లకు ఒకసారి వచ్చే అరుదైన కోటి సోమవారం సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు వి. సురేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 16వ తేదీన కార్తీకమాసం, సోమవారం, శ్రవణా నక్షత్రం ఈ మూడూ ఒకేరోజు కలవడం అత్యంత విశేషమని అర్చకులు అన్నారు. దీన్నే శాస్త్రంలో కోటి సోమవారంగా పిలుస్తారని, ఆ రోజున చేసే పూజలకు కోటి రెట్ల ఫలితం దక్కుతుందని వివరించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే స్వామివారికి అభిషేకాలు ప్రారంభమవుతాయని, ఉదయం 11 గంటల వరకు విశేష రుద్రాభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం వెలిగించి, 1,008 దీపాల కాంతుల నడుమ నేత్రపర్వంగా సహస్ర జ్యోతిర్లింగార్చన నిర్వహించనున్నట్లు చెప్పారు.?కార్తీక రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న ఉదయం 4:30 గంటల నుంచి 10 గంటల వరకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరగనున్నాయి. అనంతరం ఉదయం 10 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శివకేశవుల కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. పూజలు, వ్రతాల్లో పాల్గొనదలచిన వారు వివరాలకు అర్చకులు సురేష్ శర్మ (9640141600)ను సంప్రదించాలని సూచించారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

●మల్లయ్యపల్లి గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు.



కాటారం జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 14/అక్షరం న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషాదఘటన మల్లయ్యపల్లి గేట్ సమీపంలో చోటుచేసుకుంది. మాచాపూర్ గ్రామానికి చెందిన మాచబోయినపరమేశ్వర్(35) ద్విచక్ర వాహనంపై వెళుతుండగా లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో పరమేశ్వర్ తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఘటనకు సంబంధించి మృతుడి భార్య మాచబోయిన అనుసవ్వ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ ఎన్. రాజు తెలిపారు.

గొర్రెల చోరీ నిందితుల అరెస్టు రిమాండ్ కు తరలింపు



సిద్ధదిపేటజిల్లా / దుబ్బాక / నవంబర్ 14 / అక్షరం న్యూస్ -:

మద్యానికి బానిసై, జల్సాలు చేసేందుకు గొర్రెలను చోరీ చేసి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపారు. ఇటీవల దుబ్బాక మండలంలోని రామక్కపేట, పెద్ద చీకోడ్ శివారులోని గొర్రెల కొట్టం నుంచి గుర్తుతెలియని దొంగలు ఎనిమిది గొర్రెలను చోరీ చేశారు. ఈ క్రమంలో శనివారం దుబ్బాకలో జరిగే మూగజీవాల సంతలో గొర్రెలను విక్రయించేందుకు ఇద్దరు గుర్తు తెలియ వ్యక్తులు గొర్రెలను ఆటోలో తీసుకువచ్చారు.వారి మాటలను, అనుమానస్పద కదలికలను గుర్తించిన దుబ్బాక పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, తమదైన శైలిలో విచారించగా, తామే రెండుచోట్ల గొర్రెలను చోరీ చేసినట్లు అంగీకరించారు. ఇద్దరు నిందితులను దుబ్బాక పట్టణానికి చెందిన పి. శ్రీనివాస్, వి.నాగరాజు గా గుర్తించి, కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కు తరలించారు. నిందితుల వద్ద నుంచి ఒక ఆటో, మూడు గొర్రెలు, ఒక మేకను స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి కుటుంబం ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకోవాలి

●మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత.

●19న పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

●ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా కల్పిస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ.

●పట్టణ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.



ఖమ్మం జిల్లా / మధిర / నవంబర్ 14 / అక్షరం న్యూస్ :-రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో మధిర పట్టణంలోని ప్రతి కుటుంబం తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పథకం నమోదు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తూ దేశంలోనే ఈ విధానాన్ని అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు.కుటుంబానికి ఆధారమైన వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. పట్టణంలోని ఈనెల 17, 18,తేదీల్లో ప్రతి వార్డులో వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి వారు వారి వార్డుల్లో బాధ్యత తీసుకొని వార్డులలో టమకాలు వేయించి, విస్తృత ప్రచారం చేసి సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబాన్ని ఈ జీవిత బీమా పథకంలో చేర్చాలని కోరారు. మధిర పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సామినేని సుజాత శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బాలల విద్యకు చేయూత.. విద్యా సామగ్రి పంపిణీ చేసిన వంగపల్లి కాశీనాథ్.

●సంగోజివాడి పాఠశాలలో ఘనంగా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు.



కామారెడ్డి జిల్లా /ఎల్లారెడ్డి /నవంబర్ 14/అక్షరం న్యూస్: తాడ్వాయి మండల కేంద్రం సంగోజివాడి గ్రామంలోనిప్రాథమికోన్నత పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన వంగపల్లి కాశీనాథ్ తన చిన్న నాటి మిత్రుడు, పాఠశాల ఉపాధ్యాయుడు జమీల్ అ హ్మద్ ప్రోత్సాహంతో విద్యార్థులకు వివిధ రకాల విద్యా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు.విద్యార్థుల చదు వుకు ఉపయోగపడే నోటుబుక్కులు, డిక్షనరీలు, పరీక్ష ప్యాడ్లు, పౌచులు, రబ్బర్లు, పెన్సిళ్లను అందజేసి తన దా తృత్వాన్ని చాటుకున్నారు.బాలల దినోత్సవం సందర్భం గా విద్యార్థులకు ఉపయోగకరమైన బహుమతులు అం దించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్య క్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించిన దాత వంగపల్లి కాశీ నాథ్‌ను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. వి ద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడేలా సామాజిక బాధ్యత తో ముందుకు వచ్చిన ఆయనను పలువురు అభినం దించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయు డు మురళి, ఉపాధ్యాయులు జమీల్ అహ్మద్, గ్రామ స ర్పంచ్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్ లింగారావు, మాజీ ఎం పీటీసీ రవీందర్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

నేడు ఎంపీడీఓ కార్యాలయం లో ఆసరా పెన్షన్ల పంపిణీ

- ఎమ్మెల్యే కాంతారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు.
- అర్హులైన లబ్ధిదారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలి -- సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి.



మద్నూర్ / నవంబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

మద్నూర్ మండలం మరియు మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి తెలిపారు.జుక్కల్ ఎమ్మెల్యే, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ చైర్మన్ తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ముఖ్య సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమ వివరాలు:తేదీ: నవంబర్ 15, ఆదివారంసమయం: ఉదయం 10:30 గంటలకుస్థలం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణ, మద్నూర్ మండల నూతనంగా ఆసరా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులందరూ నిర్దీత సమయానికి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణకు చేరుకుని కార్యక్రమంలో పాల్గొని తమ పెన్షన్ మంజూరు పత్రాలను స్వీకరించాలని సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డోంగ్లీ మండలంలో 284 మందికి నూతన చేయూత ఆసరా పెన్షన్లు

- నవంబర్ 15న తహసీల్ కార్యాలయ ఆవరణలో పంపిణీ కార్యక్రమం.
- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా పెన్షన్ మంజూరు పత్రాల అందజేత.
- అర్హులైన లబ్ధిదారులను తీసుకురావాలి -- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజానన్ దేశాయి.



మద్నూర్ / నవంబర్ 14 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

డోంగ్లీ మండల పరిధిలోని అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నుంచి నూతనంగా 284 చేయూత ఆసరా పెన్షన్లు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానన్ దేశాయి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన పెన్షన్లకు సంబంధించిన మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నవంబర్ 15వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.డోంగ్లీ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. జుక్కల్ ఎమ్మెల్యే, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ చైర్మన్ తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన చేయూత ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు గజానన్ దేశాయి పేర్కొన్నారు.284 మంది లబ్ధిదారులకు ప్రయోజనండోంగ్లీ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 284 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో ఆయా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకుని తమ గ్రామాలకు చెందిన పెన్షన్ మంజూరైన లబ్ధిదారులను కార్యక్రమానికి తీసుకురావాలని కోరారు.

లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరుకావాలినూతనంగా పెన్షన్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు తహసీల్ కార్యాలయ ఆవరణకు చేరుకుని పెన్షన్ మంజూరు పత్రాలను స్వీకరించాలని గజానన్ దేశాయి విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమ వివరాలు:తేదీ: నవంబర్ 15, ఆదివారంసమయం: మధ్యాహ్నం 12:30 గంటలకుస్థలం: తహసీల్ కార్యాలయ ఆవరణ, డోంగ్లీమొత్తం నూతన పెన్షన్లు: 284

పాఠశాల వాటర్ పైపుల ధ్వంసంపై సర్పంచ్, పోలీసుల పరిశీలన

మద్నూర్ / నవంబర్ 14 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద వాటర్ పైపులు ధ్వంసం అవుతున్న ఘటనపై గ్రామ సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్ పటేల్ స్పందించారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్ పటేల్, పోలీస్ సిబ్బందితో కలిసి పాఠశాల పరిసరాలను, ధ్వంసమైన వాటర్ పైపులను పరిశీలించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వల్ల విద్యార్థులతో పాటు గ్రామ ప్రజలకు కూడా ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అందరి బాధ్యత

పాఠశాల అనేది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, అక్కడి తాగునీటి సౌకర్యాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని సర్పంచ్ సూచించారు. వాటర్ పైపులను ధ్వంసం చేస్తున్న వారిని గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరారు.గ్రామంలో ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని, ఇలాంటి ఘటనలు కనిపిస్తే వెంటనే గ్రామ పంచాయతీ లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల సౌకర్యాలు, గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ బాచవార్ లక్ష్మణ్ పటేల్ కోరారు.పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే పాఠశాల సౌకర్యాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ ప్రజలు గుర్తించాలని ఆయన సూచించారు.



మద్దికొండలో మట్టి మాఫియా స్వైరవిహారం





- అనుమతులున్నాయంటూ స్థానికులను తప్పదోవ పట్టిస్తున్న అక్రమార్కులు
- యంత్రాలతో యథేచ్ఛగా తవ్వకాలు.. చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 14 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలం మద్దికొండ పరిసర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే తమకు అన్ని పర్మిషన్లు ఉన్నాయంటూ స్థానికులను నమ్మిస్తూ అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారీ యంత్రాలు, టిప్పర్లతో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ భూములు, చెరువు పరిసర ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పర్మిషన్ల పేరుతో బురిడీ

మట్టి తవ్వకాలకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తప్పనిసరి. అయితే మద్దికొండలో అనుమతులు ఉన్నాయంటూ స్థానికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే పైస్థాయి అనుమతులు ఉన్నాయని చెబుతూ దబాయింపులకు దిగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

రోడ్లపై టిప్పర్ల హల్‌చల్

భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని, దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. అక్రమ మట్టి తరలింపుతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల మౌనంపై అనుమానాలు

మట్టి తవ్వకాలు బహిరంగంగా జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ దందాకు ఎవరైనా సహకరిస్తున్నారా అనే కోణంలోనూ విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్ అధికారులు మద్దికొండ ప్రాంతంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రకృతి వనరులను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



ఖమ్మం/తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బాలలంటే నెహ్రూకి ఎంతో ఇష్టమైన ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడు కోడూరు రాము, అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మెల్ హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 14/అక్షరం న్యూస్ -:

మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ రెక్స్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్ నృత్యము కళారూపాలను ప్రదర్శించడం జరిగిందనీ. విద్యార్థులను కొనియాడారు. ఇందులో భాగంగా వ్యాసరచన చిత్రలేఖనము ఉపన్యాస పోటీలు కూడా నిర్వహించారు. విద్యార్థుల కళారూపాలు ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ రెక్స్ ఫాదర్ సాఫీను ఫాదర్ జిజో ఫాదర్ షిబు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెన్స్ టీ20 క్రికెట్‌లో యంగెస్ట్ కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ రికార్డు

ఇండోర్: యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ పేరిట మరో రికార్డు నమోదు అయ్యింది. పురుషుల టీ20 క్రికెట్‌లో ఓ జట్టుకు నాయ కత్వం వహించిన అతిపిన్న వయసున్న కెప్టెన్‌గా వైభవ్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. గతంలో క్రొయేషియా క్రికెటర్ జాచ్ వుకుసిక్ పేరిట ఉన్న రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు. ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో భాగంగా ఇవాళ బీహార్, సౌరాష్ట్ర మధ్య మ్యాచ్ జరుగుతోంది. అయితే గత శుక్రవారమే సూర్యవంశీని బీహార్ కెప్టెన్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక నేటితో వైభవ్ సూర్యవంశీ వయసు 15 ఏళ్ల 232 రోజులు. గతంలో క్రొయేషియా క్రికెటర్ జాచ్ 17 ఏళ్ల 311 రోజుల వయసులో ఆ దేశ కెప్టెన్‌గా బాధ్యత నిర్వర్తించాడు. దీంతో ఇప్పుడు యంగెస్ట్ కెప్టన్‌గా వైభవ్ రికార్డు క్రియేట్ చేశాడు. వైభవ్ కెరీర్‌లో ఇవాళ కొత్త మైలురాయి చోటుచేసుకున్నది. కేవలం 5 నెలల క్రితమే అతను భారత జట్టు తరపున టీ20 మ్యాచ్ ఆడిన విషయం తెలిసిందే. ఇక ఏడాది క్రితమే జింబాబ్వేలో జరిగిన అండర్ 19 వరల్డ్‌కప్‌లో భారత్‌ను గెలిపించాడతను. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో వైభవ్ మరో మ్యాచ్ ఆడనున్నాడు. ఆ తర్వాత అతను దోహాలో జరిగే రైజింగ్ స్టార్స్ టోర్నీలో ఇండియా ఏ జట్టుతో జతకలవనున్నాడు. ఇండోర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో



బీహార్ ముందుగా బ్యాటింగ్ చేసింది. వైభవ్ కేవలం 18 రన్స్ మాత్రమే చేసి తన వికెట్‌ను సమర్పించుకున్నాడు.

ధాన్యం కొనుగోళ్లపై క్షేత్రస్థాయిలో ఆరా
రైతులతో మాట్లాడిన డీఆర్డీఓ

●కళ్యాణి, అన్నాసాగర్ ఐకేపీ కొనుగోలు కేంద్రాలను పరిశీ లించిన దామోదర్ రెడ్డి.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 14/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి,అన్నా సాగర్ ఐకేపీ పీపీసీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీ ఓ దామోదర్ రెడ్డి శనివారం సందర్శించి కొనుగోళ్ల ప్రక్రి యను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతోమాట్లా డి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి, వారు ఎదుర్కొంటున్న స మస్యలను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం వ డ్లను శుభ్రపరిచి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొ నుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికా రులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సం దర్భంగా రైతులు క్వింటాల్ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారు లు రూ.3,000 చొప్పున కొనుగోలు చేస్తున్నారని డీఆర్డీ ఓ దృష్టికి తీసుకువచ్చారు. అన్నాసాగర్ గ్రామానికి చెం దిన రైతు కాశీరాంతో ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురి తమైన 'ధాన్యం కొనుగోళ్లకు నిరీక్షణ' కథనంపై డీఆర్డీఓ ప్రత్యేకంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రైవే ట్ వ్యాపారులు క్వింటాల్‌కు రూ.3,000 చెల్లిస్తుండటం తో తాము వారికి ధాన్యం విక్రయిస్తున్నామని రైతు వివ రించారు.ఈ కార్యక్రమంలో డీపీఎం సాయిలు, ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, అన్నాసాగర్ సర్పంచ్ స్రవంతి సాయిగౌడ్, ఉపసర్పంచ్ నాగరాజు, సీసీలు గోపాల్, ర మేష్ గౌడ్, వీవోఏలు శివచరణ్, ఆంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కన్నతల్లిపై హత్యాయత్నం చేసిన కుమారుడి అరెస్ట్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 14/అక్షరం న్యూస్ –:

?మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌లో ఇల్లు ఖాళీ చేయించే విషయంలో తలెత్తిన వివాదంతో కన్నతల్లిపై రోకలి కర్రతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేసినట్లు మందమర్రి ఎస్.ఐ గోపతి నరేష్ తెలిపారు. మందమర్రి విద్యానగర్‌కు చెందిన గాదె సారక్క (65) చెన్నూరులో పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న ఆమె కుమారుడైన గాదె రాజమల్లు (46) విద్యానగర్‌లోని వారి సొంత ఇంటిలో ఉంటున్నాడనీ అన్నారు. కొద్ది రోజులుగా ఇల్లు ఖాళీ చేయాలని తల్లి సారక్క కోరుతుండటంతో తల్లీకొడుకుల మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. గత నెలలో బంధువులు మరియు పెద్దమనుషుల సమక్షంలో జరిగిన పంచాయితీ తీర్మానం మేరకు, రాజమల్లు ఇల్లు ఖాళీ చేసి మందమర్రి హెచ్.పి పెట్రోల్ బంక్ వెనుక భాగంలో ఒక అద్దె ఇంటిలోకి మారాడన్నారు. ?అయితే, తనను ఇల్లు ఖాళీ చేయించి బయటకు పంపించిందనే కోపం, కక్ష పెంచుకున్న రాజమల్లు ఎలాగైనా తల్లిని చంపాలని నిర్ణయించుకున్నాడన్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో సారక్క చెన్నూరు నుండి మందమర్రిలోని తన సొంత ఇంటికి వచ్చి. ఇంటి తాళం తీసి ఇద్దరూ లోపలికి వెళ్ళిన తర్వాత, ఇల్లు ఖాళీ చేసే విషయమై మళ్ళీ ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందన్నారు. తీవ్ర ఆగ్రహానికి లోనైన రాజమల్లు అక్కడే ఉన్న రోకలి కర్రతో తల్లి సారక్క తల ముందు భాగంపై బలంగా కొట్టగా ఈ దాడిలో ఆమె తలకు తీవ్ర రక్తగాయమై కింద పడిపోవడంతో, నిందితుడు ఆ రోకలి కర్రను తీసుకొని అక్కడి నుండి పరారయ్యాడన్నారు. సమాచారం అందుకున్న మందమర్రి పోలీసులు విచారణ చేపట్టి మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో విద్యానగర్‌లోని నిందితుడి అద్దె ఇంటి వద్ద గాదె రాజమల్లును అదుపులోకి తీసుకున్నామన్నారు. పంచుల సమక్షంలో విచారించగా నిందితుడు తన నేరాన్ని అంగీకరించగా దాడికి ఉపయోగించి, ఇంట్లో దాచి ఉంచిన రక్తపు మరకలు గల రోకలి కర్రను పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం తరలిస్తున్నట్లు తెలిపారు.

బాలల గ్రామ సభ సందర్భంగా ధనూర్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్ ప్రత్యేక చొరవ

మద్నూర్ / నవంబర్ 14 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ధనూర్ గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్ ప్రత్యేక చొరవతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు వై. ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.ప్రజారోగ్యానికి ప్రాధాన్యత.. సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్ చొరవగ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహణకు ముందుకు రావడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొంటున్నారు.బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించారు. గ్రామంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.



50 ఏళ్ల అనుభవంతో వై. ప్రకాష్ ఆధ్వర్యంలో వైద్య సేవలు

దాదాపు 50 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు వై. ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా సేవలు అందుతుండటంతో గ్రామ ప్రజలు ఆసక్తిగా శిబిరానికి హాజరవుతున్నారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు ప్రజలకు సూచిస్తున్నారు.

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్, ఉపసర్పంచ్ కవిత విట్టల్, వార్డు సభ్యులు సూర్యకాంత్, లుటె ప్రకాష్, గంగాధర్, డీలర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య శిబిరానికి మంచి స్పందన తెలియజేశారు.

గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత

గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమం చాటిచెబుతోంది. సర్పంచ్ జయశ్రీ దేవిదాస్ పటేల్ చొరవతో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తోంది.బాలల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా ధనూర్ గ్రామంలో సేవాభావానికి ప్రాధాన్యత లభించింది.

వినాయకపురంలో యథేచ్ఛగా ఎర్రమట్టి దందా





●అధికార పార్టీ అండతోనే అక్రమ తవ్వకాలా..?
●వందలాది ట్రిప్పుల మట్టి తరలింపు..
పట్టించుకోని అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 13 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ పరిధిలో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు, తరలింపు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ, ఎటువంటి అనుమతులు లేకుండా వందలాది ట్రిప్పుల ఎర్రమట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల కళ్ల ముందే ఈ వ్యవహారం సాగుతున్నా అడ్డుకునే చర్యలు కనిపించడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ దందా

తాము అధికార పార్టీకి చెందిన వార్డు సభ్యులమని, తమను అడ్డుకునేవారు ఎవరంటూ కొందరు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజాప్రతినిధుల హోదాను అడ్డుపెట్టుకుని అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారిక విచారణ జరగాల్సి ఉంది.

పేదలకు ఒక న్యాయం.. మట్టి మాఫియాకు మరో న్యాయమా

సామాన్యులు ఇంటి అవసరాల కోసం కొద్దిపాటి మట్టి కావాలన్నా అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులు, భారీ స్థాయిలో మట్టి తరలింపును ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక ట్రాక్టర్ మట్టికి రూ.వెయ్యి నుంచి రూ.1,200 వరకు వసూలు చేస్తూ అక్రమార్కులు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రోడ్లు ధ్వంసం.. ప్రజలకు ఇబ్బందులు

భారీ ట్రాక్టర్ల రాకపోకలతో గ్రామంలోని మట్టి రహదారులు గుంతలమయంగా మారుతున్నాయి. ముఖ్యంగా మట్టి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీల కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మట్టి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దృశ్యాలు ఈ వ్యవహారంపై మరోసారి చర్చకు దారితీశాయి.

ముడుపుల ఆరోపణలు.. అధికారుల మౌనం ఎందుకు

అక్రమ మట్టి తరలింపుపై రెవెన్యూ, మైనింగ్ అధికారులు స్పందించకపోవడంతో నెలవారీ ముడుపులు అందుతున్నాయా? లేక రాజకీయ ఒత్తిళ్లు పనిచేస్తున్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.



ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం/ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

వార్షిక తనిఖీలలో భాగంగా ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐలు ముష్కరాజు, మురళి, సాగర్, సంజీవ్, డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.



జవహర్‌లాల్ నెహ్రూ కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్



ఖమ్మం/వైరా టౌన్ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

వైరా: భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. భారతదేశ తొలి ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, విద్యా, పారిశ్రామిక రంగాల పురోగతికి నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన కీలక పాత్ర, దేశ నిర్మాణంలో చూపిన దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

పిల్లలంటే ఎంతో ప్రేమాభిమానాలు కలిగిన నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు దేశం అందిస్తున్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మార్క్ ఫైడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, వైరా మున్సిపల్ వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్, మంగీలాల్ నాయక్, స్యయద్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

అక్రమంగా పేలుడు పదార్థాలు పట్టివేత

రూ.9 వేల విలువైన జిలెటిన్ స్టిక్స్, వైర్లు స్వాధీనం.. ఇద్దరిపై కేసు...



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి నవంబర్ 14/అక్షరం న్యూస్:-

అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని శనివారం వంగర గ్రామ శివారులో రూ.9 వేల విలువైన 30 జిలెటిన్ స్టిక్స్, కార్డెక్స్ వైర్, బత్తి వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వంగర ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఎస్సై, సిబ్బందితో కలిసి పోలీసులు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామ శివారులోని ఆహార శుద్ధి పరిశ్రమ సమీపంలో ఓ వ్యక్తి అక్రమంగా పేలుడు పదార్థాలు కలిగి ఉన్నట్లు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన రూదాని రాముడు (31)ను అదుపులోకి తీసుకుని అతడి వద్ద ఉన్న అట్టపెట్టెను తనిఖీ చేశారు. అందులో 30 జిలెటిన్ స్టిక్స్, కార్డెక్స్ వైర్, బత్తి వైర్ గుర్తించారు.

వాటి నిల్వకు సంబంధించి లైసెన్సు, అనుమతి పత్రాలు చూపించాలని కోరగా అతడు సమర్పించలేదు. దీంతో పంచుల సమక్షంలో వాటిని స్వాధీనం చేసుకున్నారు. జిలెటిన్ స్టిక్స్ విలువ రూ.4,500, కార్డెక్స్ వైర్ రూ.3,000, బత్తి వైర్ రూ.1,500గా నిర్ధారించారు. మొత్తం రూ.9 వేల విలువైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో ఎల్కతుర్తి మండలం గోపాలపూర్‌కు చెందిన కాంట్రాక్టర్ వల్లెపు మధు పనుల నిమిత్తం తాను అక్కడికి వచ్చినట్లు రాముడు తెలిపాడు. ఈ ఘటనలో రూదాని రాముడిని ఏ1గా, వల్లెపు మధును ఏ2గా పేర్కొంటూ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం..



ఖమ్మం/ వైరా నవంబర్ 14(అక్షరం న్యూస్)

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్, మణుగూరు,మణుగూరు మగువ, లయన్స్ కంటి హాస్పిటల్ వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ,మణుగూరు సమితిసింగారం నందు శనివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు . ఈ ఉచిత క్యాంపు లో 180 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా దాదాపు 30 మంది కి కంటి ఆపరేషన్ లు అవసరమని డాక్టర్ .రవి చంద్ర నిర్ధారించారు.ఈ సందర్భంగా క్యాంపు చైర్మన్ లయన్ నల్లగట్ల సత్యప్రకాష్ మాట్లాడుతూ వైరా నుండి మణుగూరు వరకు వచ్చి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజ్ మెంట్ ని సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మూడు క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

మారథాన్ పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం నవంబర్ 14 (అక్షరం న్యూస్)

తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ పర్యవేక్షణలో డిసెంబర్ 6న భద్రాచలంలో నిర్వహించనున్న గోదావరి రివర్ మారథాన్‌ను విజయవంతం చేయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి పిలుపునిచ్చారు.పాల్వంచ,శ్రీనివాస కాలనీ మినీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో గోదావరి రివర్ మారథాన్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. డిసెంబర్ 6న నిర్వహించే ఈ మారథాన్‌లో భాగంగా ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్‌తో పాటు 10ఖ, 5ఖ రన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సీనియర్ క్రీడాకారుడు, తెలుగుదేశం నాయకుడు కనగాల అనంత రాములు మాట్లాడుతూ భద్రాచలంలో ఇలాంటి మారథాన్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని క్రీడాకారుల ప్రతిభకు మరింత గుర్తింపు లభించడంతో పాటు యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారని తెలిపారు. మారథాన్ నిర్వాహకులను అభినందించారు.

మారథాన్ నిర్వాహకుడు హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే సుమారు 1,000 మంది ఈ రన్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. పాల్గొనే ప్రతి రన్నర్‌కు టీ-షర్ట్, ఫినిషర్ మెడల్ అందించడంతో పాటు బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్, టెన్నిస్ కోచ్ డేనియల్ రాంబాబు, ఆర్చరీ కోచ్ వంశీ, ఆర్గనైజర్ నిఖిల్,కాంగ్రెస్ నాయకుడు భద్రం, ఎంపీడీవో జముల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, యువతను ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు ప్రోత్సహించేందుకు గోదావరి రివర్ మారథాన్ ఒక మంచి వేదికగా నిలవనుంది.

డ్రగ్స్ విముక్త భారతను సాధిద్దాం..

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

భారతదేశాన్ని నషా ముక్త్ భారత్ సాధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వైరా పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం వైరా పట్నం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నవీన జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించిన నష ముక్త్? భారత్ వికసిత్ భారత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, భారత దేశం అతిపెద్ద యువత ఉన్న దేశంగా పేరు సంపాదించిన దశలో ,డ్రగ్స్ వలన భారతదేశ మానవ వనరులు నిర్వీరం జరుగుతుందని ,దీని అరికట్టాలంటే 15 నుంచి 29 సంవత్సరాలు యువతీ యువకులు నషా ముక్త్? భారత్ కు సిద్ధం కావాలని తెలిపారు. అప్పుడే భారతదేశం ప్రపంచంలో అగ్రగాముగా నిలుస్తుంది అని తెలిపారు.

ప్రిన్సిపాల్ నవీన జ్యోతి మాట్లాడుతూ, నేటి విద్యార్థులే, రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులకు అవగాహన కలిగితే సమాజానికి అవగాహన వస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమం కేంద్ర కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేరా యువభారత్ కార్యక్రమం కింద ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మేరా భారత్ జిల్లా అధికారి రాంబాబు గ ఖమ్మం జిల్లాయువజన సంఘం అధ్యక్షులు ఉమా శంకర్ , మేరా భారత్ ప్రోగ్రాంఆర్గనైజర్ షారుక్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ చైర్మన్ శ్రీమతి రమాదేవి మేడం ,కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ కె శ్రీకాంత్ ,అధ్యాపకులు ,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు

శ్రావణ్ పల్లి సత్తుపల్లి

టెండర్ లలో సింగరేణి పాల్గొనాలి



ఏ.ఐ.టి.యూ.సి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య.

మంచిర్యాల జిల్లా/మందమర్రి, నవంబర్ 14/ అక్షరం న్యూస్ -:

సింగరేణిలో నూతన గనులు రాకపోవడం పాత గనులు మూతపడడం వలన కార్మికులు కార్మికేతర కుటుంబాలు ఆందోళనకు గురి అవుతున్నాయని ఈనెల శ్రావణపల్లి ఓసి, సత్తుపల్లి ఓసి టెండర్లులో సింగరేణి యాజమాన్యం ఈ టెండర్లలో పాల్గొనాలని ఏ.ఐ.టి.యూ. సి. రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ టెండర్లలో ప్రైవేటు వ్యక్తులు పాల్గొంటే గుర్తింపు సంఘంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఒకవేళ ప్రైవేటు వారు దక్కించుకున్న ఆ ప్రాజెక్టులను అడ్డుకొని తన్ని తరమి వేస్తామని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ప్రభుత్వం ఈ రెండు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సింగరేణికే దక్కే విధంగా సహకరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని గుర్తుపెట్టుకుని సింగరేణికి సహకరించాలని అన్నారు. ఇటీవల కాలంలో 33 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చి యాజమాన్య ప్రభుత్వాలను హెచ్చరించడం వలన ఆర్.ఎల్. సి సమక్షంలో యాజమాన్యంతో చర్చలు జరిపిన పిదపట 24 డిమాండ్లను ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఒప్పుకున్నటువంటి డిమాండ్లను సర్కులర్ రూపకంగా ఇవ్వకుండా కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మెడికల్ బోర్డు నిర్వహించకుండా

కాలయాపన చేస్తూఇటీవల పెట్టినటువంటి మెడికల్ బోర్డులో నామాత్రంగా నిర్వహించి మెడికల్ ఇన్వాల్యూజేషన్ తక్కువ పర్సంటేజీ తీసి కార్మికులను గందరగోళానికి గురిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.గతంలో దివంగత నేత కొమరయ్య హయాంలో 24 నెలల ముందు మెడికల్ కు పెట్టుకున్నటువంటి వ్యక్తులను ఆయా ఏరియా హాస్పిటల్ లో అన్ఫిట్ చేసి కొడుకులకు అల్లుండ్లకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఆ రోజుల్లో ఉద్యోగాలు వచ్చేవన్నారు. అదే తరహాలో మెడికల్ బోర్డు నిర్వహించి పాత పద్ధతి విధానంలో 70 శాతం 80% ఉండాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న మెడికల్ ఇన్వాల్యూయేషన్ అయినటువంటి ఉద్యోగుల పిల్లలకు ఆఫీస్ ఆర్డర్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రాజకీయ జోక్యంతో ప్రభుత్వాలతో ఆర్డర్లు ఇవ్వడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. గతంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సింగరేణిని స్వయం ప్రతిపత్తి సింగరేణి యాజమాన్యానికి ఉండేదన్నారు. ఆనాడు అపాయింట్మెంట్ ఆర్డర్లు గనుల వద్ద డిపార్ట్మెంట్ల వద్ద ఉద్యోగ ఆర్డర్లు ఇచ్చేవారనీ దీనికి రాజకీయ రంగు పులిమి సింగరేణి ఆర్థికంగా మానసికంగా కుంగతీస్తున్నారన్నారు.తక్షణమే ఆర్ ఎల్ సి సమక్షంలో యాజమాన్యంతో ఒప్పుకున్నటువంటి డిమాండ్లను పరిష్కరించాలని ఈనెల 18,19, తేదీలలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయంలో రెండు రోజుల నిరాహార దీక్షలు జరుపుతున్నామని సీతారామయ్య అన్నారు. తక్షణమే యాజమాన్యం పెండింగ్ లో ఉన్న కార్మికుల పిల్లలకు ఉద్యోగ ఆర్డర్ ఇవ్వాలని. ఒప్పుకున్న సమస్యలు సర్కులర్ రూపకంగా ఇవ్వాలని లేనియెడల మరోసారి కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తూ అన్ని సంఘాలను కలుపుకొని మెరుపు సమ్మె చేస్తామని

సీతారామయ్య అన్నారు. అదేవిధంగా జెన్కో ట్రాన్స్కో లకుబొగ్గు కరెంటు అమ్మినటువంటి 60 వేలకోట్ల బకాయి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోసెంట్రల్ కార్యదర్శి ఎం.డి అక్బర్ అలీ. బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, ఏరియా నాయకులు ఇప్పకాయల లింగయ్య, పెద్దపల్లి బానయ్య, గోపతి సత్యనారాయణ, ఎగేటి రాజేశ్వరరావు, స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సివి రమణ, పిట్ కార్యదర్శిలు పారిపెల్లి

సంజీవ్ కుమార్, హేమ చందు, జువాజీ శ్రీనివాస్, శెట్టి రాజేందర్, జెట్టి మల్లయ్య, భుక్య రాజేందర్, డొక్కు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.బి.ఐ.టి. లో ఘనంగా నెక్సోరా స్వాగత వేడుకలు..



ఖమ్మం/ వైరా నవంబర్ 14 (అక్షరం న్యూస్)

ఖమ్మం స్వర్ణభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్.బి.ఐ.టి.), కళాశాలలోని ఎం.బి.ఏ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశం పొందిన ఎం.బి.ఏ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ "నెక్సోరా" పేరుతో స్వాగత కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం నూతన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, కళాశాల వాతావరణం, విద్యా విధానాలు, క్రమశిక్షణ, భవిష్యత్తు అవకాశాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించామని తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా"జి. ధాత్రి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో మేనేజ్‌మెంట్ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు కేవలం విద్యాపరమైన ప్రతిభకే పరిమితం కాకుండా నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్, నిర్ణయాత్మక సామర్థ్యం, టీమ్‌వర్క్ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఉన్నతమైన కెరీర్ లక్ష్యాలను సాధించాలని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య ఆకాంక్షించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా" జి. రాజ్‌కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం యుద్ధాలతో ఆర్థికంగా అస్తవ్యస్తమైన తరుణంలో ఆర్థిక అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నూతన విద్యార్థులు తమను తాము పరిచయం చేసుకుంటూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి, కళాశాల అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, ఎం.బి.ఏ. విభాగ అధిపతి డా పి. రామకృష్ణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తనిఖీ

- పోలీస్ స్టేషన్ రికార్డులు, క్రైమ్ రేటు పరిశీలన
- గంజాయి, సైబర్ నేరాల నియంత్రణపై సిబ్బందికి సూచనలు



హనుమకొండ, ధర్మసాగర్, నవంబర్ 14, అక్షరం న్యూస్:

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి శనివారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను, క్రైమ్ రేటును క్షుణ్ణంగా పరిశీలించి స్టేషన్ పనితీరును సమీక్షించారు.అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి అక్రమ రవాణా, వినియోగం, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, విధులతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా సిబ్బంది శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అసాంఘిక చర్యల పట్ల జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లారం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం - బాల సభ



ఖమ్మం/తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

బాలల దినోత్సవం సందర్భంగా తల్లాడ మండలం మల్లారం గ్రామ ప్రాథమిక పాఠశాల నందు శనివారం బాల సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కటిక కిరణ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి మల్లేశం, ఎంపీడీఓఏ. శ్రీధర్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ – దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని, చిన్నారులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని సూచించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ వంటి వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ హరిబాబు, వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు,అంగన్ వాడి టీచర్లు, విద్యార్థులు, మల్లారం ఉప సర్పంచ్ శ్రీమతి యశోద , కార్యదర్శి ఎస్ కె సిద్దిక్ మియా,నాయకులు ఎర్రి నరసింహ రావు , అయినాల రామ లింగయ్య,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాల్యం నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన ఉండాలి

- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి
- మూకమామిడిలో ఘనంగా బాలల గ్రామసభ
- గ్రామ సభలో పిల్లల పాత్ర కీలకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /నవంబర్ 14/ అక్షరం న్యూస్:

బాలల దినోత్సవం సందర్భంగా మూకమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బాలల గ్రామసభ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సభలో దేశ తొలి ప్రధాని,చాచా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పిల్లలను ఉద్దేశించి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ..నవభారత నిర్మాణంలో మరియు గ్రామ స్వరాజ్య సాధనలో పిల్లల భాగస్వామ్యం ఎంతో అవసరం.మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే,గ్రామ నిర్ణయాధికార ప్రక్రియలో సమాజంలోని అన్ని వర్గాలతో పాటు పిల్లల గళాన్ని కూడా వినడం అనివార్యం.చిన్నారులకు బాల్యం నుంచే ప్రజాస్వామ్య విలువలు,హక్కులు మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడానికి గ్రామ సభ ఒక అద్భుతమైన వేదిక.గ్రామంలో విద్యార్థుల విద్యావకాశాలు,ఆటస్థలాలు,రక్షిత తాగునీరు,అంగన్ వాడీ కేంద్రాల పనితీరు మరియు బాలల రక్షణ – బాల్య వివాహాల నివారణ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునేటప్పుడు పిల్లల అభిప్రాయాలను సేకరించడం ఎంతో ముఖ్యం.ప్రతి గ్రామ సభలో పిల్లలు పాల్గొనడం వల్ల వారిలో నాయకత్వ లక్షణాలు పెరగడమే కాకుండా,గ్రామంలోని అసలైన సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి వస్తాయి.రాబోయే గ్రామ సభలలో పిల్లలు చురుగ్గా పాల్గొనేలా ప్రతి ఒక్క తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు చొరవ తీసుకుని ప్రోత్సహించాలి.ఈ రోజు మీదే పిల్లలూ.మీరు బాగా చదువుకోవాలి.చాచా నెహ్రూ గారికి పిల్లలంటే చాలా ఇష్టం.మీలోనే రేపటి సర్పంచ్ లు,టీచర్లు,డాక్టర్లు, కలెక్టర్లు,ఇంజనీరింగ్ లు ఉన్నారు.పంచాయతీ తరపున మీ చదువుకు ఎప్పుడూ అండగా ఉంటాం అని అన్నారు.ఉపాధ్యాయులు బి. శ్రీను మాట్లాడుతూ ...పిల్లలు చదువుతో పాటు క్రమశిక్షణ,మంచి అలవాట్లు నేర్చుకోవాలి.పెద్దలను గౌరవించాలి,గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలి.మీ కలలను నెరవేర్చుకోవడానికి ప్రతిరోజూ కష్టపడి చదవాలి అని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దోమల అరుణ్, ఉపాధ్యాయులు బి శ్రీను,అంగన్ వాడీ టీచర్లు వేప విజయ, మడకం రాధ,సున్నం మహలక్ష్మి మరియు గ్రామస్తులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి..

ప్రముఖ న్యాయవాది లక్ష్మి నారాయణ..

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

సమాజంలో ప్రతిఒక్కరు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం తల్లాడ ప్రభుత్వ హైస్కూల్లో బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్యవివాహాల నివారణ, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. తొలుత మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు విద్యార్థుల హక్కుల గురించి పోస్టర్లు ఆవిష్కరించి, పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గుట్కా, పాన్ పరాక్, గంజాయి తదితర చెడు అలవాట్లకు బానిస కావద్దని వెల్లడించారు. చెడు అలవాట్లకు లోను కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, సరికొండ శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 9 నాటికి వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మౌళిక వసతుల పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం..
- లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదని స్పష్టీకరణ..
- వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి..
- వెలుగుమట్లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి.బక



ఖమ్మం ననవంబర్ 18(అక్షరం న్యూస్)

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 15 వ డివిజన్ వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల కల్పన పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వచ్చే డిసెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో, అప్పటికల్లా కాలనీలోని ఇళ్ల నిర్మాణాలన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క పని కూడా మిగిలి ఉండకూడదని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీ చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా, వారికి రావాల్సిన బిల్లులన్నింటినీ ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అన్ని హంగులు, ఆహ్లాదకరమైన వాతావరణంతో వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ కాలనీగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు. ?పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తయ్యేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బాల భారతి విద్యాలయంలో బాలల దినోత్సవం..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలభారతి విద్యాలయంలో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 35 రాష్ట్రాలకు సంబంధించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీ, చిత్రలేఖన ప్రదర్శన (ఆర్ట్ గ్యాలరీ) చూపురులను ఆకట్టుకుంది.ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో పిల్లలు వివిధ పాత్రలు, సంప్రదాయాలను ప్రతిబింబించే వేషధారణలతో అలరించారు. చిత్రలేఖన ప్రదర్శనలో విద్యార్థులు రంగుల ద్వారా తమ భావనలను అద్భుతంగా వ్యక్తపరిచారు. ఆటల కార్యక్రమాల్లో జట్టు స్ఫూర్తి, క్రీడా స్ఫూర్తి, ఆనందం వెల్లివిరిశాయి.పిల్లల సృజనాత్మకతను, ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని," నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తు" అనికెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోటగిరి రాధా , కోటగిరి శ్రావణి , ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు ,ఇన్చార్జి మేకల శ్రీనివాస్ రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేశ్వాపురం గ్రామ ఉపసర్పంచ్ సాదం. రమేష్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14(అక్షరం న్యూస్)తల్లాడ మండలం కేశ్వాపురం గ్రామంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశ్వాపురం గ్రామ ఉపసర్పంచ్ సాదం రమేష్ వేడుకలలో పాల్గొని చిన్నారులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేశ్వాపురం గ్రామ ఉపసర్పంచ్ సాదం రమేష్ మాట్లాడుతూ.... పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక అలవర్చుకోవాలని సూచించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవ జరుపుకుంటున్నామని తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కిషోర్, మాధవి, విద్యార్థిని విద్యార్థులు మాజీ ఉపసర్పంచ్ రావూరి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం..
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్..

- ప్రైవేట్ పాఠశాలలోనూ ఫీజు రాయితీ
- కార్యక్రమం అభినందనీయం..విద్యావేత్త రవికాంత్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమం అభినందనీయమని విద్యావేత్త రవికాంత్ అన్నారు. విద్యార్థులకు లభిస్తున్న ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.యూనివర్సల్ విద్యాలయంలో శనివారం గత విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తరగతుల్లో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చెల్లించిన ఫీజులో 50 శాతం తిరిగి అందజేశారు.ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహం అందించడం మంచి పరిణామమన్నారు. ప్రభుత్వం కూడా చేయలేని విధంగా యూనివర్సల్ విద్యాలయం యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల కోసం కష్టపడి పనీ చేసి పాఠశాలను అభివృద్ధి చెయ్యటానికి కృషి చేసిన రోహిణి, సిరి, నాగమణి లను యాజమాన్యం సన్మానిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.కే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,పి ఇ టి నాగి,ఉపాధ్యాయులు యాకుబ్, రవి, మనీషా, బీజాన్, రాము, ప్రమీల, రమేష్, రోహిణి, సిరి, నాగమణి, జాన్ పాషా, రమ్య, హేమ, లావణ్య, సమత, అరుణ, రమ,ఝాన్సీ, కృష్ణవేణి, గీత,కుమారి తదితరులు పాల్గొన్నారు.

కుర్నవల్లిలో బాలల దినోత్సవం..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

దేశ సంపద తరగతి గదిలోనే ఉన్నది. శనివారం అనగా14-12-2026 న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కుర్నవల్లిలో బాలల సభలో ఎంపీడీవో మాట్లాడడం జరిగినది. ఈ సభలో తల్లాడ ఎంపీడీవో శ్రీధర్ రాజు తల్లాడ మండల స్పెషల్ ఆఫీసర్ మల్లేశం కుర్నవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు డ్వాక్రా మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ బాలలు చట్టాలు దేశ భవిష్యత్తు దేశ సంపద మొదలగు అంశాల గురించి గురించి మాట్లాడటం జరిగినది అనంతరం డిక్షనరీస్ ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ శేషమ్మ చేత విద్యార్థులకు ఇప్పించడం జరిగినది. ఈ బాలల సభలో విద్యార్థులు వృక్ష సంపద వృద్ధుల సంరక్షణ సెల్ఫోన్ వినియోగం మొదలగు అంశాల గురించి నాటికల రూపంలో వివరించడం జరిగినది. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ సేఫ్టీ మేనేజర్ బాలరాజు రెడ్డి గారు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు గురించి విద్యార్థుల్లో ఎవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది యాక్టివ్గా పాల్గొన్న విద్యార్థులకు ప్రైసెస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగినది తదనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

16న తల్లాడలో ఇసుక బహిరంగ వేలం పాట..

తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 14 (అక్షరం న్యూస్)

ఈనెల 16వ తేదీన తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఉన్న ఇసుకను, మండలంలోని మంగాపురం గ్రామంలో ఉన్న ఇసుకను బహిరంగ వేలం పాట వేస్తున్నట్లు తల్లాడ తహశీల్దార్ టీ. కరుణాకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక క్యూబిక్ మీటర్ ఇసుక 642 రూపాయలుగా నిర్ణయించినట్లు వెల్లడించారు. డిపాజిట్ 27వేలు చెల్లించి పాటలో పాల్గొనాలని సూచించారు. ఇసుక బహిరంగ వేలంలో పాల్గొనేవారు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు తల్లాడ తహశీల్దార్ కార్యాలయానికి రావాలని కోరారు.

టెస్టు బృందంలోకి గుర్నూర్ బ్రార్.. స్వదేశానికి కుల్దీప్ యాదవ్

వెల్లింగ్టన్: పేస్ బౌలర్ గుర్నూర్ బ్రార్‌కు.. భారత టెస్టు బృందంలో చోటు దక్కింది. న్యూజిలాండ్‌తో జరగనున్న రెండు టెస్టుల(వ్గీజ×చీజ) కోసం అతన్ని సెలెక్ట్ చేశారు. నవంబర్ 19 నుంచి కివీస్‌తో టెస్టు సిరీస్ ప్రారంభంకానున్నది. కివీస్ పిచ్‌లు స్పీడ్ బౌలర్లకు అనుకూలించనున్న నేపథ్యంలో.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను టెస్టు బృందం నుంచి తప్పించారు. కుల్దీప్ స్వదేశీ క్రికెట్ టోర్నీల్లో ఆడనున్నట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొన్నది. టెస్టు బృందంలో చోటు దక్కడంతో.. కివీస్‌తో జరిగే అయిదో వన్డే కోసం బ్రార్‌ను పక్కన పెట్టారు. ఆదివారం మౌంట్ మౌంగనుయిలో అయిదో వన్డే జరగనున్నది. ఎక్స్‌ట్రా బౌన్స్ రాబట్టడంలో బ్రార్ సఫలమవుతున్నట్లు తెలిసింది. తొలి టెస్టులో నలుగురు స్పీడ్ బౌలర్లను ఆడించే ఆలోచనలో భారత్ ఉన్నట్లు తెలుస్తోంది. బుమ్రా, ఆకాశ్ దీప్, సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ ఆ బృందంలో ఉన్నారు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ కూడా జట్టుతో కలిశాడు. అతను టెస్టుల్లో ఆడనున్నాడు.

పాక్‌పై భారత్ సంచలన విజయం

చివరి బంతి వరకు ఉత్కంఠ..



చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన అండర్-19 ఆసియా కప్ 2026 ఫైనల్ పోరు అభిమానులకు అసలైన క్రికెట్ మజాను పంచింది. చివరి ఓవర్ చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. పాకిస్థాన్ నిర్దేశించిన 340 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ 49.6 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఒక్క వికెట్ తేడాతో గెలిచి అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో ఉస్మాన్ ఖాన్ అద్భుత సెంచరీతో చెలరేగాడు. 111 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 107 పరుగులు చేశాడు. అబ్దుల్ ఖాదిర్ 54 బంతుల్లో 80 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ ఫర్హాన్ యూసఫ్ 60 బంతుల్లో 63 పరుగులు చేసి కీలక భాగస్వామ్యం అందించాడు. దీంతో పాకిస్తాన్ భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో కావ్య పటేల్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. చిరుగుపాటి వెంకట మూడు వికెట్లతో రాణించాడు. చివరి ఓవర్లలో భారత బౌలర్లు కట్టడి



చేయడంతో పాకిస్థాన్ స్కోరు 340 పరుగుల లోపే నిలిచింది.

నిలకడగా ఆడిన భారత్

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు ఆర్యవీర్ సెహ్వాగ్, కెప్టెన్ లక్ష్య రాజేశ్ రాయచందన్ మంచి ఆరంభాన్ని అందించారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆర్యవీర్ సెహ్వాగ్ 61 బంతుల్లో 58 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం లక్ష్య రాజేశ్ రాయచందన్ 101 బంతుల్లో 80 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. అయితే ఆర్యవీర్ ఔటైన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. వీకే వినీత్ 24, అర్జున్ రాజ్‌పుత్ 16, యశ్‌బర్ధన్ చౌహాన్ 9 పరుగులు చేశారు. కెప్టెన్ లక్ష్యతో పాటు అస్వయ్ ద్రవిడ్ కూడా పెవిలియన్‌కు చేరడంతో భారత్ కష్టాల్లో పడింది.ఒక దశలో భారత్ 251 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. లక్ష్యం ఇంకా దూరంలో ఉండగా వికెట్లు వరుసగా పడటంతో పాకిస్తాన్ విజయం ఖాయమనిపించింది. ఈ సమయంలో మానల్ చౌహాన్, మొహిత్ ఉల్వా అద్భుత పోరాటం చేశారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. మానల్ చౌహాన్ 32 బంతుల్లో 47 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి.

మొహిత్ ఉల్వా మరింత దూకుడుగా ఆడాడు. కేవలం 22 బంతుల్లో 43 పరుగులు చేసి భారత విజయంపై ఆశలు రేకెత్తించాడు. అతడి ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. మానల్ ఔటైనా మొహిత్ పోరాటం ఆపలేదు. చిగురుపాటి వెంకటతో కలిసి జట్టును విజయానికి చేరువ చేశాడు. చివరి ఓవర్‌లో భారత్ విజయానికి 8 పరుగులు అవసరమయ్యాయి. పాకిస్తాన్ తరఫున అహ్మద్ హుస్సేన్ బంతిని అందుకున్నాడు. మరోవైపు మొహిత్ ఉల్వా, చిగురుపాటి వెంకట క్రీజులో ఉన్నారు. తొలి బంతికి మొహిత్ పరుగులేమీ చేయలేదు. రెండో బంతికి సింగిల్ తీశాడు. మూడో బంతికి వెంకట ఒక పరుగు సాధించడంతో భారత్ విజయానికి ఐదు పరుగుల దూరంలో నిలిచింది. నాలుగో బంతికి మొహిత్ మరో పరుగు తీశాడు. ఐదో బంతికి వెంకట సింగిల్ తీసుకోవడంతో స్కోరు సమం కావడానికి అవసరమైన పరిస్థితి ఏర్పడింది. చివరి బంతికి మొహిత్ ఉల్వా ఫోర్ బాదడంతో భారత శిబిరంలో సంబరాలు అంబరాన్నంటాయి. 9 వికెట్లు కోల్పోయినప్పటికీ అద్భుత పోరాటంతో భారత్ ఒక్క వికెట్ తేడాతో విజయాన్ని అందుకుంది.

గుజరాత్ టైటాన్స్‌కు హర్షల్ పటేల్.. భారీ ట్రేడ్‌కు సన్‌రైజర్స్ గ్రీన్ సిగ్నల్!



- గుజరాత్ టైటాన్స్‌కు మారిన సీనియర్ పేసర్ హర్షల్ పటేల్
- ఆల్-క్యాష్ డీల్ కింద రూ.4 కోట్లు చెల్లించనున్న జీటీ
- సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముగిసిన హర్షల్ ప్రయాణం
- అహ్మదాబాద్ బౌలర్‌కు సొంత జట్టు తరఫున ఆడే అవకాశం
- మరింత పటిష్టం కానున్న గుజరాత్ టైటాన్స్ పేస్ విభాగం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెన్షన్ గడువుకు ముందు ఒక కీలకమైన మార్పు చోటుచేసుకుంది. సీనియర్ ఫాస్ట్ బౌలర్ హర్షల్ పటేల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) నుంచి గుజరాత్ టైటాన్స్ (జీటీ)కు బదిలీ అవుతున్నాడు పూర్తి నగదు రూపంలో (ఆల్-క్యాష్ ట్రేడ్) కుదిరిన ఈ ఒప్పందం ద్వారా అతడు గుజరాత్ టైటాన్స్ లోకి అడుగుపెడుతున్నాడు.ఈ ఒప్పందంలో భాగంగా గుజరాత్ టైటాన్స్ రూ.4 కోట్లు చెల్లించనుంది. 2025 మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.8 కోట్లు వెచ్చించి హర్షల్‌ను సొంతం చేసుకోగా, ఇప్పుడు అందులో సరిగ్గా సగం ధరకే గుజరాత్ టైటాన్స్ అతడిని ట్రేడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. 35 ఏళ్ల ఈ వెటరన్ పేసర్‌కు ఐపీఎల్‌లో ఇది ఐదో జట్టు కావడం విశేషం. గతంలో అతడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.అహ్మదాబాద్‌లో జన్మించిన హర్షల్ పటేల్‌కు గుజరాత్‌తో బలమైన అనుబంధం ఉంది. దేశవాళీ క్రికెట్‌లోనూ అతడు గుజరాత్ జట్టు తరఫునే ఆడుతుండటంతో ఈ ట్రేడ్ అతడికి నిజమైన సొంతగూటి చేరికగా మారింది. వాస్తవానికి 2024, 2025 వేలంపాటల్లో హర్షల్ పటేల్‌ను దక్కించుకోవడానికి గుజరాత్ టైటాన్స్ తీవ్రంగా ప్రయత్నించింది. ఎట్టకేలకు ఈ ట్రేడ్ ద్వారా అతడిని తమ జట్టులోకి చేర్చుకోవడంలో సఫలమైంది.2025 సీజన్‌లో సన్‌రైజర్స్ తరఫున ఆడిన హర్షల్ 16 వికెట్లు తీసి మంచి ప్రదర్శన కనబరిచాడు. అయితే 2026 సీజన్‌లో అతడికి అవకాశాలు గణనీయంగా తగ్గాయి. ఆ సీజన్‌లో కేవలం 5 మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడిన అతడు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ సమయంలో హైదరాబాద్ జట్టు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ లాంటి అన్‌క్యాప్డ్ భారత పేసర్లకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్‌లో కగిసో రబడా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, జేసన్ హోల్డర్ వంటి బలమైన పేస్ విభాగం ఉంది. ఇప్పుడు వారితో హర్షల్ పటేల్ జతకట్టనున్నాడు. డెత్ ఓవర్లలో హర్షల్ నైపుణ్యం, అపార అనుభవం గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ లైనప్‌కు మరింత బలాన్ని చేకూర్చనున్నాయి.

టీ20 కాదు 'టెస్ట్ 20'.. క్రికెట్‌లో సరికొత్త ప్రయోగం.. మిక్స్‌డ్ జెండర్ ఫార్మాట్ ఆవిష్కరణ

- క్రికెట్‌లో నాల్గో ఫార్మాట్‌గా 'టెస్ట్ ట్వంటీ' పరిచయం
- ఒకే రోజులో నాలుగు ఇన్నింగ్స్‌లు.. మొత్తం 80 ఓవర్ల ఆట
- అమ్మాయిలు, అబ్బాయిల సంయుక్త ప్రదర్శనతోనే ఫలితం
- 13 నుంచి 21 ఏళ్ల లోపు యువ క్రికెటర్ల కోసం ప్రత్యేక వేదిక
- నవంబర్ 14 నుంచి 29 వరకు నాలుగు ఖండాల జట్ల మధ్య పోటీలు

క్రికెట్ ప్రపంచంలో సరికొత్త ప్రయోగానికి తెరలేచింది. టెస్ట్, వన్డే, టీ20ల తర్వాత క్రికెట్‌లో నాల్గో ఫార్మాట్‌గా భావిస్తున్న 'టెస్ట్ 20' (ఏవర్ ఒవవత్ఎ) శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా అధికారికంగా ఆవిష్కృతమైంది. సాంప్రదాయ సుదీర్ఘ ఫార్మాట్‌లోని వ్యూహాత్మక అంశాలను, ఆధునిక టీ20 క్రికెట్ వేగాన్ని సమపాళ్లలో మేళవించి ఈ సరికొత్త పద్ధతికి రూపకల్పన చేశారు. 13 నుంచి 21 ఏళ్ల లోపు వయసున్న యువ క్రికెటర్లలోని నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను రూపొందించారు. ఈ ఫార్మాట్‌లో అత్యంత విశేషమైన అంశం 'పారిటీ రూల్' (గ్రుఖతీఱ్ఎ =బశ్రీవ). దీని ప్రకారం ప్రతి ఫ్రాంచైజీ తరఫున ఒక బాలుర జట్టు (దీశీఎం' శ×), ఒక బాలికల జట్టు (+అతీశ్రీం' శ×) బరిలోకి దిగుతాయి. బాలురు బాలురతో, బాలికలు బాలికలతో విడివిడిగానే మ్యాచ్‌లు ఆడతారు. అయితే, ఇరు జట్ల ఆటతీరును, గణాంకాలను కలిపి ఒకే స్కోర్‌బోర్డుపై లెక్కిస్తారు. ఈ ఉమ్మడి స్కోరు ఆధారంగానే మ్యాచ్ ఫలితాన్ని, పాయింట్ల పట్టికలో స్థానాలను నిర్ణయిస్తారు. రెండు జట్ల సమష్టి సహకారం లేకుండా ఏ ఫ్రాంచైజీ కూడా విజేతగా నిలిచే అవకాశం ఉండదు. తద్వారా క్రికెట్‌లో లింగ సమానత్వానికి పెద్దపీట వేసినట్లయింది.మ్యాచ్ నిర్వహణ తీరు కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండనుంది. మొత్తం 80 ఓవర్ల పాటు సాగే ఈ పోటీని నాలుగు ఇన్నింగ్స్‌లుగా (ఒక్కో జట్టుకు రెండు ఇన్నింగ్స్‌లు) విభజించారు. ఒక్కో ఇన్నింగ్స్ 20 ఓవర్ల పాటు కొనసాగుతుంది. ఈ పూర్తి మ్యాచ్ ఒకే రోజులో ముగుస్తుంది. సాంప్రదాయ టెస్ట్ క్రికెట్ తరహాలోనే మొదటి ఇన్నింగ్స్ స్కోర్లను రెండో ఇన్నింగ్స్‌కు కొనసాగిస్తారు. దీంతో రెడ్ బాల్ క్రికెట్‌లో కనిపించే ఫాలో-ఆన్, మ్యాచ్ టై లేదా డ్రా వంటి సమీకరణాలు ఈ ఫార్మాట్‌లోనూ చోటుచేసుకుంటాయి.కొలంబోలో ఘనంగా నిర్వహించిన ఈ ప్రారంభోత్సవంలో ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం మాథ్యూ హేడెన్, శ్రీలంక మాజీ ఆటగాడు రస్సెల్ ఆర్నాల్డ్, ప్రముఖ క్రికెట్ కోచ్ రాజ్‌కుమార్ శర్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. నవంబర్ 14 నుంచి నవంబర్ 29 వరకు ఈ తొలి సీజన్ పోటీలు జరగనున్నాయి. ఇందులో సౌత్ ఆసియా, ఆస్ట్రలేసియా, యూరప్, సబ్-సహారన్ ఆఫ్రికా పేర్లతో నాలుగు ఖండాలకు ప్రాతినిధ్యం వహించే జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. యువ ప్రతిభావంతులకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.

మైదానంలో ఘోరం.. ప్రత్యర్థి ఆటగాడి ప్రాణం తీసిన ఘటనలో గోల్‌కీపర్‌పై 12 మ్యాచ్‌ల నిషేధం

- ఫుట్‌బాల్ మైదానంలో బలంగా ఢీకొన్న ఇద్దరు ఆటగాళ్లు టెనెరిఫే ఫార్వర్డ్ జీసస్ డి మిగ్వెల్ మరణానికి దారితీసిన ఘటన చర్యలు తీసుకున్న స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య ఎఫ్‌సీ అండోరా గోల్‌కీపర్ జీసస్ ఓవోనోపై 12 మ్యాచ్‌ల నిషేధం
- ఘటనతో నిలిచిపోయిన మ్యాచ్‌ను తిరిగి నిర్వహించకుండా 2-2 స్కోరునే ఖరారు

ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన ప్రమాదకర ఘటన ఓ ఆటగాడి ప్రాణం తీసింది. ఈ ఘటనకు కారణమైన గోల్‌కీపర్‌పై స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య కఠిన చర్యలు తీసుకుంది. ఎఫ్‌సీ అండోరా గోల్‌కీపర్ జీసస్ ఓవోనోపై 12 మ్యాచ్‌ల నిషేధం విధించింది. గోల్ కీపర్ జీసస్ ఓవోనోను ఢీకొన్న ఘటనలో టెనెరిఫే జట్టు ఫార్వర్డ్ జీసస్ డి మిగ్వెల్ తీవ్రంగా గాయపడి మరణించాడు. నవంబర్ 2న స్పెయిన్ రెండో డివిజన్ లీగ్‌లో అండోరా, టెనెరిఫే జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆట చివరి దశలో డి మిగ్వెల్‌ను ఓవోనో బలంగా ఢీకొట్టడంతో రిఫరీ అతడికి రెడ్‌కార్డు చూపించాడు. మరుసటి రోజు 30 ఏళ్ల డి మిగ్వెల్ మరణించాడు.రిఫరీ నివేదికను పరిశీలించిన క్రమశిక్షణ కమిటీ.. ప్రత్యర్థి ఛాతీపై కాలితో అతిగా బల ప్రయోగం చేస్తూ కొట్టినందుకే ఓవోనోకు రెడ్‌కార్డు ఇచ్చినట్లు పేర్కొంది. ఘటన తీవ్రత, దాని విషాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని గరిష్ఠంగా 12 మ్యాచ్‌ల నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది.ఈ ఘటనతో నిలిచిపోయిన మ్యాచ్‌ను తిరిగి నిర్వహించకూడదని కూడా సమాఖ్య నిర్ణయించింది. మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఇరు జట్లు 2-2తో సమంగా ఉన్నాయి. మిగిలిన ఆటను కొనసాగించకుండా అదే స్కోరును ఖరారు చేయడం విషాద ఘటన నేపథ్యంలో గౌరవప్రదమైన నిర్ణయమని సమాఖ్య పేర్కొంది.ఘటన తర్వాతి రోజులు తన జీవితంలో అత్యంత కఠినమైనవని, డి మిగ్వెల్ మరణం తనకు తీవ్ర వేదన కలిగించిందని ఓవోనో స్పందించాడు. ప్రస్తుతం అతడు కుటుంబ సభ్యులతో ఉంటున్నట్లు అండోరా కోచ్ కార్లెస్ మాన్సో తెలిపారు. మళ్లీ ఆటలోకి రావాలా? ఎప్పుడు రావాలి? అన్నది ఓవోనోనే నిర్ణయించుకుంటాడని, క్లబ్ నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదని స్పష్టం చేశారు. అతడికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609